ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:19.08.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కోల్ కోత్తా వైద్యురాలి హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం రేపు విచారణ చేపట్టనుంది.
2. భారత్ లో మూడు రోజుల పర్యటన కోసం మలేషియా ప్రధాన మంత్రి డాటో సేరి అన్వర్ బిన్ ఇబ్రహీం ఈరోజు న్యూఢిల్లీ చేరుకుంటారు.
3. రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
4. 2025 మహిళల అండర్ – 19 టీ 20 ప్రపంచ కప్ షెడ్యూల్ ను ఐసీసీ నిన్న విడుదల చేసింది.

**SC-KOLKATA DOC CASE :** కోల్ కత్తా వైద్య విద్యార్థిని అత్యాచార , హత్య ఘటనను సుప్రీంకోర్టు ధర్మాసనం సుమోటోగా తీసుకుంది. ఈ కేసును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ న్యాయమూర్తులు జేబీ పార్థీవాలా , మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం రేపు విచారణ చేస్తుంది. ఈ నెల 9వ తేదీన కోల్ కత్తాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన మరుసటి రోజు కోల్ కత్తా పోలీసులు ఒక పౌర స్వచ్ఛంద కార్యకర్తను అరెస్టు చేశారు. ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరుతూ వైద్యులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ నెల 13న సెంట్రల్ బ్యూరో ఆ ఫ్ ఇన్వెస్టిగేషన్ సీబీఐ ఘటనపై విచారణ చేపట్టాలని కోల్ కత్తా హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. బాధితురాలి తల్లిదండ్రులతో పాటు వివిధ వర్గాలు వేసిన పిటిషన్లపై ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 14న ఆర్జీకర్ ఆసుపత్రిలో నిరసనలపై పశ్చిమబెంగాల్ అధికారుల తీరును హైకోర్టు తప్పు పట్టింది.
**(NSD)**

**RAKHI:** అన్నా చెల్లెల్ల మధ్య ప్రత్యేక్య బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ ను దేశవ్యాప్తంగా ఈరోజు జరుపుకుంటున్నారు. తమ సోదరుల చేతికి రాఖీ కట్టి వారి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం సోదరీమణీలు ప్రార్థిస్తారు. సోదరికి అండగా, రక్షణగా ఉంటామని సోదరులు ప్రతిజ్ఞ చేస్తూ.. బహుమతులు అందిస్తారు.

**PREZ-RAKSHA BANDHAN:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర-సోదరీమణుల మధ్య ప్ర త్యేకమైన బంధానికి ప్రతీకగా రక్షాబంధన్ జరుపుకుంటారని అన్నారు. రాఖీ పండుగ ద్వారా అన్నా చెల్లెల్ల మధ్య ప్రేమ , పరస్పర నమ్మకం బలోపేతం అవుతాయని ఒక సందేశంలో పేర్కొన్నారు. ప్రాంతీయతా సాంస్కృ తిలకు అతీతంగా రాఖీ పండుగ జరుపుకోవడం .. భిన్నత్వంలో ఏకత్వం అని ఆమె అన్నారు. **(NSD)**

**MALAYSIA PM-INDIA:** మలేషియా ప్రధాన మంత్రి డాటో సేరి అన్వర్ బిన్ ఇబ్రహీం మూడు రోజుల పర్యటన కోసం ఈరోజు న్యూఢిల్లీ చేరుకుంటారు. ప్రధాన మంత్రిగా అన్వర్ ఇబ్రహీంకు భార త్ లో ఇదే తొలి పర్యటన. ఈ పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో అన్వర్ ఇబ్రహీం సమావేశమవుతారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ తోనూ ఆయన సమావేశమవుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. **(NSD)**

**REV-GUJARAT-AMIT SHAH:** పౌరసత్వ సవరణ బిల్లు ఏ మతం , పౌరసత్వ హక్కులను హరించదని, భారత శరణార్థుల పౌరసత్వాన్ని న్యాయపరంగా రక్షిస్తూ గౌరవిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. అహ్మదాబాద్లో నిన్న 188 ప్రవాసులకు పౌరసత్వ సర్టిఫికెట్ల ప్ర దాన కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు. హిం దువులతో పాటు ఇతర మైనార్టీల ప్రవాసులను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని విమర్శించిన అమిత్ షా.. ఆ పార్టీ బుజ్జగింపు రాజకీయాలు చేసిందన్నారు. అంతకుముందు అహ్మదాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో వెయ్యి కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అమిత్ షా ప్రారంభించారు. **(NSD)**

**NEPAL FM-VISIT:** నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ అ ర్జూ రాణా దేబూ ఐదు రోజుల పర్యటన నిమిత్తం నిన్న న్యూఢిల్లీ చేరుకున్నారు. పర్యటనలో భాగంగా ఈరోజు మన విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ తో సమావేశమవుతారు. భారత్ – నేపాల్ మధ్య సాంప్రదాయ అత్యున్నత స్థాయి సమావేశాలలో ఈ పర్యటన ఒకటని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పొరుగుదేశాలు ముందు అనే విధానంలో భాగంగా భారత్ కు నేపాల్ కీలక భాగస్వామి అన్నారు. ఈ పర్యటన లో పరస్పర సహకారం గల అంశాలను సమీక్షించి చర్చిస్తారు. **(NSD)**

**RAJNATH DG COASTGUARD:** భారత తీర రక్షక దళ డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్ మృతి పట్ల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంతాపం వ్యక్తం చేశారు. రాకేష్ పాల్ సమర్థుడైన , నిబద్ధత కలిగిన అధికారి అని, అతని నాయకత్వంలో భారత సముద్ర భద్రతను బలోపేతం అయ్యిందని సామాజిక మాధ్యమాల వేదికగా పేర్కొన్నారు. **(NSD)**

**NADDA WB MAMATHA :** పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా ఆరోపించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో విఫలమయ్యారని సామాజిక మాధ్యమాల వేదికగా పేర్కొన్నారు. **(NSD)**

**EVE JAISHANKAR – KUWAIT:** విదేశాంగ మంత్రి డాక్టర్. ఎస్.జైశంకర్ నిన్న కువైట్ యువరాజు షేక్ షాబా అల్ ఖలీద్ అల్ సబ్ అల్ హమద్ అల్ ముబారక్ అల్ సబోతో సమావేశమయ్యారు. శతా బ్దాల నాటి బంధం , స్నేహం భారత్ – కువైట్ మధ్య ఉందని సామాజిక మాధ్యమం ద్వారా డాక్టర్ జైశంకర్ తెలియజేశారు. సమకాలీన భాగస్వామ్యం ఇరుదేశాల మధ్య నిలకడగా కొనసాగుతోందని అన్నారు. అధికారిక పర్యటన నిమిత్తం కువైట్ చేరుకున్న జైశంకర్ కు .. విమానాశ్రయంలో కువైట్ విదేశాంగ మంత్రి అబ్దుల్లా అల్ యాహో స్వాగతం పలికారు. ఈ పర్యటన లో భాగంగా జైశంకర్ కువైట్ ప్రధాన మంత్రి షేక్ అహ్మద్ అబ్దుల్లా అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబాతో సమావేశమయ్యారు. రాజకీయాలు , వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, భద్రత, సాంస్కృతికం లాంటి అంశాలలో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యే విధంగా ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. **(NSD)**

**AMARNATH YATRA :** జమ్మూ కశ్మీర్‌లో శ్రీ అమర్‌నాథ్ జీ యాత్ర ఈ ఉదయం ముగిసింది. ఈ సంవత్సరం దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 5 లక్షల మందికి పైగా యాత్రికులు పవిత్ర క్షేత్రాన్ని సందర్శించి శివుని దర్శనం చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 29న ప్రారంభమై 43 రోజుల పాటు సాగిన యాత్ర... ఈ తెల్లవారుజామున దక్షిణ కాశ్మీర్ హిమాలయాలలోని శ్రీ అమర్‌నాథ్ జీ పుణ్యక్షేత్రానికి ఛరీ ముబారక్ అని పిలవబడే పరమశివుని పవిత్ర జాపత్రి చేరుకోవడంతో ముగిసింది. ఈరోజు శ్రావణ-పు ర్ణిమా, రక్షాబంధన్ సందర్భంగా , మహంత్ దీపేంద్ర గిరి నేతృత్వంలోని సాధువుల బృందం ఛరీ ముబారక్‌తో పంచతర్ణిలో ఒక రాత్రి గడిపిన తర్వాత ఛరీ ముబారక్‌ను సూర్యోదయానికి ముందే అమర్‌నాథ్ పవిత్ర క్షేత్రానికి తీసుకెళ్లడంతో ఈ యాత్ర ప్రశాంతంగా ముగిసింది. **(NSD)**

**CENTRE - MPOX REVIEW :** ప్రపంచవ్యాప్తంగా మంకీఫాక్స్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మన దేశంలో వ్యాధి సంసిద్ధత, సంబంధిత ప్రజారోగ్య చర్యలను సమీక్షించేందుకు ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్. PK మిశ్రా నిన్న జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. వ్యాధి పరిస్థితిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ మిశ్రా .. రాష్ట్రాలు నిఘా పెంచాలని , కేసుల సత్వర గుర్తింపు కోసం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు రోగ నిర్ధారణ కోసం టెస్టింగ్ లేబొరేటరీల నెట్‌వర్క్ ను సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుతం మంకీఫాక్స్ పరీక్షల కోసం 32 ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మంకీఫాక్స్ నివారణ, చికిత్సకు సంబంధించిన మార్గదర్శకాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని డాక్టర్ మిశ్రా అన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం , మన దేశంలో మంకీఫాక్స్ వ్యాప్తి చెందే ప్రమాదం తక్కువగా ఉందని... ఈ వ్యాధి బారిన పడ్డ రోగులు సాధారణ వైద్య సంరక్షణతో కోలుకుం టున్నారని చెప్పారు . ఆఫ్రికాలోని అనేక ప్రాంతాలలో మంకీ ఫాక్స్ విస్తరించిన నేపథ్యలో ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO... ఆగస్టు 14న పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 2022 నుండి 116 దేశాలలో మంకీ ఫాక్స్ కేసులు 99 వేలకు పైగా నమోదు కాగా, దీని వల్ల 208 మంది మరణించారని WHO తెలిపింది. **(NSD)**

**FOOTBALL FAN – PROTESTS :** కోల్‌కతాలోని మూడు పెద్ద ఫుట్‌బాల్ క్లబ్‌లు అయినా - మోహన్ బగాన్, ఈస్ట్ బెంగాల్, మహమ్మదీయ స్పోర్టింగ్‌లకు చెందిన వేలాది మంది అభిమానులు నిన్న RG కర్ వైద్య కళాశాల డాక్టర్‌పై అత్యాచారం , హత్యకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియం వద్ద మోహన్ బగాన్ కెప్టెన్ సుభాశిష్ బోస్ , అతని భార్య కస్తూరి చెత్రీ , ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ కళ్యాణ్ చౌబే.... బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ఫుట్ బాల్ క్లబ్ ల మధ్య పోటీని పక్కన పె ట్టి, మొదటిసారిగా మోహన్ బగాన్ , ఈస్ట్ బెంగాల్, మహమ్మదీయ స్పోర్టింగ్‌ల అభిమానులు కలిసికట్టుగా న్యాయం కోసం పోరాడేందుకు ఏకమయ్యారు. నిన్న మోహన్ బగాన్ , ఈస్ట్ బెంగాల్ మధ్య డ్యూరాండ్ కప్ డెర్బీ మ్యాచ్ నేప థ్యంలో సాల్ట్ లేక్ స్టేడియం VIP గేట్ ముందు సాయంత్రం 4 గంటల సమయంలో అభిమానులు భారీగా తరలివచ్చారు. అయితే భద్రతా సమస్యలకు భయపడి నిర్వాహకులు మ్యాచ్ రద్దు చేశారు. **(NSD)**

**IMD ORANGE ALERT :** పశ్చిమ బెంగాల్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ IMD ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. IMD శాస్త్రవేత్త డాక్టర్ నరేష్

కుమార్ కొత్తఢిల్లీలో విలేకరులతో మాట్లా డుతూ... బీహార్ , ఛత్తీస్‌గఢ్, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. **(NSD)**

**CRICKET:** 2025 మహిళల అండర్ – 19 టీ 20 ప్రపంచ కప్ షెడ్యూల్ ను ఐసీసీ నిన్న విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 వరకు మొత్తం 41 మ్యాచులు జరుగుతాయి. ఈ ప్రపంచకప్ కు మలేషియా ఆతిథ్యం ఇవ్వనుంది. 4 గ్రూపుల్లో 16 దేశా ల క్రికెట్ టీ మ్ లు కప్ కోసం తలపడనున్నాయి. **(NSD)**

**SC-KOLKATA DOC CASE :** The Supreme Court has taken suo motu cognisance of the Kolkata rape and murder case. A bench comprising Chief Justice of India DY Chandrachud, Justices JB Pardiwala and Manoj Misra will hear the matter on Tuesday. A post-graduate trainee doctor was allegedly raped and murdered inside a seminar hall at RG Kar Medical College and Hospital in Kolkata on 9th of this month. A day after the incident, the Kolkata Police arrested a civic volunteer in connection with the case. The incident has triggered nationwide protests, with doctors from across the country demanding action against people involved in the case. On 13th of August, the Calcutta High Court directed the Central Bureau of Investigation (CBI) to take over the investigation. The High Court passed the order acting on petitions filed by parents of the victim and certain other individuals. Recently, the High Court pulled up the West Bengal authorities for the acts of vandalism at the RG Kar hospital during protests on 14th of August.

**RAKHI :** Raksha Bandhan, the festival of special bond between brothers and sisters, is being celebrated today across the country. On this occasion, sisters tie colorful rakhi around the wrist of their brothers and pray for their prosperity, health and well-being. In return, brothers pledge to protect and support their sisters and present them gifts.

**PREZ - RAKSHA BANDHAN :** President Droupadi Murmu has greeted people on the occasion of Raksha Bandhan. In her message, the President said, Raksha Bandhan is a celebration of the unique bond between brothers and sisters, which strengthens the feelings of love and mutual trust. The President said, this festival goes beyond religious and cultural boundaries to symbolize the unity in diversity of the country. President Murmu said, this festival strengthens our determination to protect the rights of women.

**MALAYSIA PM – INDIA :** Prime Minister of Malaysia, Dato' Seri Anwar bin Ibrahim will be on a three day visit to India beginning today. This will be the first visit of Anwar Ibrahim as the Prime Minister of Malaysia. The External Affairs Ministry said, Prime Minister of Malaysia will hold bilateral discussions with Prime Minister Narendra Modi tomorrow. During his visit, he will also meet President Droupadi Murmu and External Affairs Minister, Dr. S. Jaishankar. India and Malaysia have strong historical and socio-cultural linkages. The Ministry said, the bilateral relationship between the two nations was elevated to the status of Enhanced Strategic Partnership in 2015 during the visit of Prime Minister Modi. The visit of Prime Minister Anwar Ibrahim will pave the way for further strengthening of India-Malaysia bilateral ties by charting out a multi-sectoral cooperation agenda for the future.

**GUJARAT - AMIT SHAH :** Union Home Minister, Amit Shah has said Citizenship Amendment Act does not take away the citizenship rights of any religion rather the act offers respect and justice to

the Indian refugees along with the citizenship. The minister was speaking after awarding citizenship certificate to 188 expatriates at a function in Ahmedabad today. Mr. Shah criticised previous Congress government for neglecting the Hindu and other minority expatriates for vote bank and appeasement politics. He reiterated Modi government's commitment for implementation of CAA across the country. Earlier in the day, the minister inaugurated various developmental works of Ahmedabad Municipal Corporation worth over 1000 crore rupees in Ahmedabad today. Later in the evening Mr Shah will address the party workers in Sabarmati.

**NEPAL FM-VISIT :** External Affairs Minister S Jaishankar will hold talks with his Nepalese counterpart Arzu Rana Deuba in New Delhi today. Dr Deuba arrived in New Delhi yesterday on a five-day visit to India. In a statement, the External Affairs Ministry said, this visit aligns with the tradition of regular high-level exchanges between India and Nepal. The Ministry said that Nepal is a priority partner of India in its Neighbourhood First policy. It said, this visit will provide both sides an opportunity to discuss and review the progress in bilateral cooperation and help in advancing ties further.

**AMARNATH YATRA :** The annual Shri Amarnath Ji Yatra ended this morning in Jammu and Kashmir. More than 5 lakh pilgrims drawn from various parts of the country paid their obeisance at the holy cave shrine this year. The holy Mace of Lord Shiva called "Chhari Mubarak" reached Shri Amarnath Ji Cave Shrine in sounth Kashmir Himalayas early this morning making the formal end of the 43-day-long Shri Amarnath Ji Yatra. The Yatra had commenced on June 29, this year.A group of sadhus led by Custodian of the holy Mace Mahant Deependra Giri carrying Chhari Mubarak reached Shri Amarnath Ji cave early this morning after spending a night at Panchtarni.This year, the overall flow of Yatris was remarkable after several years as more than 5 lakh Yatris visited the holy cave shrine this year and paid obeisance to Lord Shiva. The Yatris visited the Holy Cave from both the longest Pahalgam track in Anantnag and the shortest but steep Baltal track in Ganderbal district. on the occasion of Shravan-Punima coinciding Raksha Bhandan today, the Chhari Mubarak was taken to the holy cave of Shri Amarnath ji before sunrise, and the pooja began with the rising sun and with its culmination, this Yatra has ended peacefully this morning.This is Sunil Koul for Akashvani News from Srinagar.

**CENTRE - MPOX REVIEW:** Principal Secretary to Prime Minister Dr. PK Mishra chaired a high-level meeting yesterday to review the status of preparedness for Mpox in the country and related public health measures. He said, Prime Minister Narendra Modi has been continuously monitoring the MPox situation. During the meeting, Dr Mishra directed states to enhance surveillance and take effective measures for prompt detection of cases. He further directed that the testing laboratories network should be geared up for early diagnosis. Presently 32 labs are equipped for testing. Dr Mishra said that the protocols for prevention and treatment of the disease should be disseminated on a large scale. He further emphasised an awareness campaign amongst the healthcare providers regarding the signs and symptoms of the disease and the need for timely notification to the surveillance system. During the meeting, it was briefed that as of now, there is no reported case of Mpox in the country. As per the present assessment, the risk of a large outbreak with sustained transmission is low. The Mpox infections are generally self-limiting lasting between 2 to 4 weeks and the Mpox patients usually recover with supportive medical care and management. The Mpox transmission happens through prolonged and close contact with an infected patient. It was also informed that a Video Conference was convened by the Director General Health Services earlier yesterday with more than 200 participants. The health authorities at state level including the Integrated Disease Surveillance Programme units in the States and at the Ports of Entry were sensitized in this regard. The World Health Organization (WHO) has again declared Mpox Public Health Emergency of

International Concern on 14th August in view of its prevalence and spread across many parts of Africa. According to WHO, globally since 2022 from 116 countries, more than 99 thousand cases and 208 deaths had been reported due to Mpox.

**FOOTBALL FAN – PROTESTS :** Keeping their bitter rivalry aside, thousand of fans of Kolkata's big three football clubs - Mohun Bagan, East Bengal and Mohammedan Sporting - came together yesterday to protest against the rape and murder of RG Kar Medical College doctor. Unprecedented scenes were witnessed outside the Saltlake Stadium in Kolkata as Mohun Bagan captain Subhasish Bose, accompanied by his wife Kasturi Chetri, and All India Football Federation president Kalyan Chaubey joined the protest march, demanding justice for the victim. Subhasish Bose said, for the first time, fans of Mohun Bagan, East Bengal, and Mohammedan Sporting have come together to fight for justice. The fans started assembling around 4 pm in front of the VIP Gate of the Saltlake Staidum where the Durand Cup derby match between Mohun Bagan and East Bengal was scheduled but only to be called off by the administration, fearing security concerns.

**IMD - ORANGE ALERT :** India Meteorological Department (IMD) has issued an Orange alert for heavy rain in West Bengal, Nagaland, Manipur, Mizoram and Tripura for today. Talking to reporters in New Delhi, IMD scientist Dr Naresh Kumar said, heavy to very heavy rainfall activity is also expected in Bihar, Chhattisgarh and the South peninsular area.

**EVE JAISHANKAR – KUWAIT:** External Affairs Minister, Dr S Jaishankar today called on the Crown Prince of Kuwait, Sheikh Sabah Al-Khaled Al-Sabah Al-Hamad Al-Mubarak Al-Sabah. In a social media post, Dr Jaishankar said, India and Kuwait share centuries-old bonds of goodwill and friendship. He said, the contemporary partnership between the two nation is expanding steadily. Dr Jaishankar thanked Crown Prince for his guidance and insights on taking the ties to a higher level. The External Affairs Minister Dr Jaishankar reached Kuwait on an official visit today. On arrival, Dr Jaishankar was welcomed by his Kuwaiti counterpart, Abdullah Ali Al-Yahya. During the visit, both sides will review various aspects of bilateral relations between the two countries including political, trade, investment, energy, security, cultural, consular and people-to-people contacts. The two sides will also exchange views on regional and international issues of mutual interest.